విజయం
అక్షర సమరానికి నాంది..
https://vijayamdaily.com
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం



పేజీలు : 12 ఆదివారం అగస్టు 27 2023 https://vijayamdaily.com



# కాంగ్రెస్ గూటికి తుమ్మల..!

## పాలేరు నుంచి పోటీ..

- తుమ్మలకు ఫోన్ చేసిన కాంగ్రెస్ కీలక..?
- కాంగ్రెస్ లో చేరాలని ఆహ్వానించిన జాతీయ నేత
- సెప్టెంబర్ 4న ఢిల్లీకి పయనం..?
- కాంగ్రెస్‌లో చేరాలని కార్యకర్తల తీవ్ర ఒత్తిడి
- మానసికంగా సిద్దమైన అనుచరులు
- స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసిపోతున్న కార్యకర్తలు
- బీఆర్ఎస్ ను ఓడించడమే లక్ష్యం
- మారుతున్న రాజకీయ సమీకరణాలు

(కూసుమంచి-విజయంన్యూస్)

బీఆర్ఎస్ పార్టీ తప్పిదం చేసిందా..? జనబలం కల్గిన నాయకుడికి టిక్కెట్ ఇవ్వకపోవడం వల్ల ఆ పార్టీకి తీరని నష్టం జరిగే అవకాశం ఉందా..? ఒక్క నియోజకవర్గమే కాకుండా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభావం పడే అవకాశం ఉందా..? బీఆర్ఎస్ కు రిటన్ గిఫ్ట్ ఇచ్చే పనిలో పడారా..? అందులో భాగంగానే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్దమైందా..? తుమ్మలకు కాంగ్రెస్ అగ్రనేత నుంచి ఫోన్ వచ్చిందా..? ఢిల్లీకి పయనమవుతున్నాడా..? అంటే అవుననే సమాధానం వస్తుందో..? నిజమేనంటూ ఆయన అనుచరులు అంగీకరిస్తున్నారు..



రాజకీయ విశ్లేషకులు తెల్చిపడేస్తున్నారు.. కచ్చితంగా కాంగ్రెస్ లో చేరుతున్నాడంటూ కుండబద్దలు కొడుతున్నారు.. బీఆర్ఎస్ పార్టీ ఓటమే లక్ష్యంగా పనిచేస్తామని తెల్చి చెబుతున్నారు.. కాంగ్రెస్ కు ఖమ్మంలో పది స్థానాలు ఖాయమంటూ జోస్యం చెప్పుబుతున్నారు.. అవమానించిన చోటే అద్భుతం స్రుష్టిస్తామని చెబుతున్నారు.

మీగతా 2లో..



## అందరికి అప్పుడే..

# అదరించేనా..?

## సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి కందాళ

## సామాన్యుల గుండెలను తాకిన బీఆర్ఎస్ నేత

## షాడోలతోనే అసలు సమస్య..?

కూసుమంచి-విజయం న్యూస్)

అతి తక్కువ కాలంలో ఎమ్మెల్యే అయ్యారు.. అందరికి అప్తుడైయ్యారు.. అవసరాన్ని భట్టి సహాయం చేస్తూ వచ్చారు.. అవసరమైన చోట అన్నగా మారారు.. కన్నోళ్లే దగ్గరకి చేరని నేటి రోజుల్లో అండగా నిలిచారు.. అవసరమైతే అన్నగా మారారు.. అందరి మనసులకు దగ్గరైయ్యారు..అనిత కాలంలోనే అతి సామాన్యుడి మనసును గెలుచకున్నారు.. కుల మతబేదాలు లేకుండా చేయూతనందించుకుంటూ వస్తున్న పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి.. పాలేరు ప్రజల్లో ఆశాజ్యోతిగా మారారు.. అందరివాడిగా మారిపోయారు.. పల్లెలను అభివద్ధి వైపు తీసుకెళ్తున్న కందాళ, సంక్షేమ పథకాలను అర్హులకు అందించే ప్రయత్నం చేశారు.. అక్రమాలకు అడ్డుకట్ట వేసిన పాలేరు ఎమ్మెల్యే ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నారు.. సామాన్యుడిని సైతం ప్రేమగా పిలిచే కందాళ ఉపేందర్ రెడ్డి, అన్నా అంటే పలికే మంచి మనుసున్న నాయకుడైయ్యారు. కష్టం ఉంది సార్ అంటూ కరిగిపోతున్నారు.. కష్టాన్ని తన కష్టంగా భావిస్తున్నారు.. ఉన్నఫలంగా చేయూతనందిస్తు పేదల మనుసులను గెలుచకున్నారు.

మీగతా 4లో..

# కాంగ్రెస్ గూటికి తుమ్మల..?



(మొదటిపేజీ తరువాయి..)

దీంతో ఖమ్మం జిల్లా రాజకీయం మరింతగా హీటెక్కినట్టైంది.. అయితే తుమ్మల నాగేశ్వరరావు మాత్రం ఈ విషయంపై స్పష్టతనివ్వడం లేదు.. పోటీ చేయడం ఖాయమని అంటున్నప్పటికి ఏ పార్టీ నుంచి పోటీ చేస్తారనే విషయంపై క్లారిటీ ఇవ్వకోవడంతో కొంత ఉత్కంఠ నేలకొంది.. మరోవైపు బీజేపీ నేతలు తుమ్మల నాగేశ్వరరావు మా పార్టీలోనే చేరే అవకాశం ఉందని చెప్పడంతో తుమ్మల రాజకీయ భవిష్యత్ పై ప్రశ్నలు మొదలైయ్యాయి. అయితే అసలు ఖమ్మం జిల్లాలో ఏం జరుగబోతుంది..? రాజకీయం ఎటువైపు తిరుగుతోంది..? తుమ్మల ఏ పార్టీలో చేరతారు..? కాంగ్రెస్ గూటికి చేరినట్లేనా..? అందంతా తెలుసుకోవాలంటే మరింత సమాచారం ఖమ్మంప్రతినిధి అందించే రాజకీయ విశ్లేషణాత్మక కథనం చదవాల్సిందే..?

ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రధాత గా పేరుగాంచిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్ల బీఆర్ఎస్ పార్టీ ఊహించని తప్పిదం చేసిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఉమ్మడి జిల్లాలోని అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు అభిమాన నాయకుడైన తుమ్మల నాగేశ్వరరావు పట్ల రాజకీయ చాణిక్యుడు సీఎం కేసీఆర్ తప్పటడుగు వేశారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని ఆ పార్టీ నాయకులు స్పష్టం చేస్తున్నారు.. జిల్లా రాజకీయాల్లో 40 సంవత్సరాలుగా ఉంటూ సీనియర్ రాజకీయ నేతగా సుదీర్ఘకాలం మంత్రిగా చేసి జిల్లా అభివృద్ధిలో తనదైన ముద్ర వేసిన తుమ్మల మాట పట్టించుకోకపోవడం, చిన్నచూపు చూడటంతో రాజకీయ అజ్ఞానిత్వమేనంటున్నారు కొందరు రాజకీయ పండితులు.. జిల్లా ఏకచత్రాధిపత్యంగా నడిపించగల నాయకుడ్ని దూరం చేసుకోవడం, ఆయన పట్ల విశ్వాసాన్ని కోల్పోవడం పార్టీ తప్పిదం చేసిందంటున్నారు.. అయితే రాజకీయంగా హాట్ అయిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఒక్కసారిగా తన నలుపది దశాబ్దాల రాజకీయ చతురితను బయటపెట్టిన పరిస్థితి మనమంతా చూశాం. టిక్కెట్ రాకపోవడంతో ఆగ్రహించిన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసహనంతో ఊగిపోతూ తన ప్రతిభను చాటుకున్న పరిస్థితి నాయకన్ గూడెంలోని జిల్లా సరిహద్దులో చూశాం. ఎప్పుడు కనివిని ఎరుగని రీతిలో జనం ఆయనకు స్వాగతం పలికేందుకు



రావడం, మండుటెండను సైతం లెక్కచేయకుండా గంటల తరబడి రోడ్లపై విక్షణ చేయడం పట్ల ఆయన జిల్లా ప్రజల మనసులను ఎంతగా గెలుచుకున్నారో మనకు అర్థమవుతోంది.

## ఓడిపోయిన కుంగిపోని నేతగా

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కల్గిన తుమ్మల నాగేశ్వరరావుకు అనేక ఆటుపోట్లు వచ్చాయి. మొదటి సారి ఒటమితో తన రాజకీయ పయనం ప్రారంభించిన తుమ్మల నాగేశ్వరరావు ఆ తరువాత ఎన్నో ఓటమిలను ఎదుర్కోవాల్సి వచ్చింది. సత్తుపల్లి నుంచి ఒకసారి ఓడి, మరోసారి గెలిసి, ఆ తరువాత ఓడి, మళ్లీ ఖమ్మంలో గెలిచి, తిరిగి ఓడిపోయి, మళ్లీ పాలేరులో గెలిచి, తిరిగి ఓడిపోయి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్న నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు. అయితే గెలిచిన, ఓడిపోయిన అతను ఒకేలా ఉండేవారు. జిల్లా ప్రజల సంక్షేమం, జిల్లా అభివృద్ది ఆయన అంతిమ లక్ష్యంగా ఉండేది. ప్రభుత్వం వచ్చిన, రాకపోయే ఆయన అనుకున్నది సాధించేవారు. ప్రభుత్వాలపై పెత్తనం చేలాయించేవారు. అనుకున్నదల్లా సాధించి జిల్లా ప్రజలకు అందించారు. అందులో అనేక పథకాలు ఉన్నాయి. 60ఏళ్లకాలం పాటు జిల్లాకు అతి దగ్గరలో.. అభివృద్దికి అమడదూరంలో ఉన్న పాలేరు నియోజకవర్గాన్ని మూడు నెలల్లోనే 30ఏళ్లలో చేసిన అభివృద్ది చేశారు. అందుకే ఆయన వేలాధి మంది ప్రజల మనుసును గెలుసుకున్నారు. ఖమ్మంజిల్లాను తాను ఎంతో కష్టపడి నిర్మించుకున్నారు. అలాంటి సౌధాన్ని కూల్చేపని చేసి తుమ్మల ఇమేజీని ఒక్కసారిగా దెబ్బతీసే ప్రయత్నం జరిగింది. కానీ జిల్లాలో ఆయన చేసిన అభివృద్ది, ముందు చూపు వల్ల ఆయన్ను డ్యామేజీ చేయలేక పోయారు. ఓడిపోయిన కుంగిపోకుండా నిత్యం ప్రజల్లో ఉన్నారు దీంతో ఆయనపట్ల సానుభూతి పెరిగింది. తుమ్మలకు జరిగిన అన్యాయంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. తిరగబడుతున్నారు బీఆర్ యస్, కేసీఆర్‌పై ఆగ్రహం ప్రకటిస్తున్నారు. ఆయన సేవలు ఉపయోగించుకోవడంలో కేసీఆర్ వైఫల్యం చెందారని అంటున్నారు . తుమ్మల ప్రభావం ఒక్క పాలేరుకో,లేక ఖమ్మంనికో పరిమితం కాదు ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉంటుంది. ఇప్పటికే పొంగులేటి బీఆర్ యస్ ను వీడి పోవడం మైనస్ కాగా తుమ్మల ప్రభావం పారింతగా ఉంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు

## సత్తా చూపిన తుమ్మల

శుక్రవారం వేలాదిమంది అభిమానుల మధ్య ఆయన ఖమ్మం సరిహద్దుల్లోకి ప్రవేశించారు ఒక్కసారిగా తుమ్మల రాకతో జనం కేరింతలు కొట్టారు జై తుమ్మల అంటూ నినదించారు వేలాది వాహనాలు వెంట రాగా అడుగడుగునా ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు తుమ్మల అభిమానుల సత్తా అంటే ఏమిటో చూపించారు తుమ్మలను విస్మరిస్తే జరిగే పరిణామాలు ఇలా ఉంటాయనే హెచ్చరికను పంపించారు. తుమ్మల లాంటి సీనియర్ నేత ఉంటె తమపప్పులు ఉడకవని కొందరి భావన అయి ఉండవచ్చు. ఒకప్పుడు కావాలని తుమ్మలను పార్టీలోకి ఆహ్వానించి ఎమ్మెల్సీని చేసి మంత్రి పదవి ఇచ్చిన కేసీఆర్ కు తుమ్మల ఇప్పుడు ఎందుకు చెడ్డవారైయ్యారనేది బ్రహ్మరహస్యం వీరికి ఎక్కడ చెడింది అనేది పరిశీలిస్తే రకరకాల కారణాలు కనిపిస్తున్నాయి. వాటిలో కొన్ని చర్చనీయాంశం కాగా మరికొన్ని లేనివి

## కాంగ్రెస్ వైపు తుమ్మల..?

ఆయన ఏపార్టీలోకి వెళ్తారనేది నేడు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది . ఆయనకు ఉన్నది రెండు మార్గాలు ఒకటి బీజేపీలో చేరడమా? రెండు కాంగ్రెస్ లోకి వెళ్లడమా..?అనేది ఆయన అనుయాయిలు మాత్రం కాంగ్రెస్ లోకి వెళ్లాలని వత్తిడి తెస్తున్నారు ..కచ్చితంగా పాలేరు నుంచి పోటీచేసి సత్తా చాటాలని అంటున్నారు ఆయనకూడా నామదిలో అనేక విషయాలు ఉన్నప్పటికీ , ప్రజల అభిమానం ప్రేమ చూసిన తర్వాత కచ్చితంగా పోటీచేస్తా అదికూడా పాలేరు నుంచే చేస్తానని కుండబద్దలు కొట్టారు గోదావరి నీళ్లతో ఖమ్మం జిల్లా ప్రజల కాళ్లు కడుగుతా అని ప్రజల హర్షధ్వానాలమధ్య ప్రకటించారు . తన జీవిత ఆశయం అదొక్కటే అన్నారు. ఇక ఆయన పోటీచేసే విషయంలో శషభిషలు లేవు పాలేరు బరిలో పోటీ ఖాయమైంది తనకు పాలేరు ప్రజల మీద విశ్వాసం ఉందని అందువల్ల వారి తీర్పు కోసం మళ్ళీ వెళతానని అంటున్నారు ..ఉమ్మడి రాష్ట్రంలో బలమైన సామాజికవర్గానికి చెందిన తుమ్మలకు టికెట్ నిరాకరించడంపై ఆ వర్గం కూడా అసంతృప్తిగా ఉంది . ఆ సామాజికవర్గంలో ఆయన పెద్దకాపు లాంటివాడు తుమ్మల మాట అంటే ఒక విలువ ఉంటుంది అలాంటి నేతను విస్మరించడమంటే ఆవర్గం వారిని దూరం చేసుకోవడమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటివరకు కాస్తో కూస్తో కేసీఆర్ పై సానుకూలంగా ఉన్న ఆవర్గంలో సంతృప్తి లేదు. పైగా అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. బీఆర్ యస్ కు రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడితే ఇది కూడా ఒక కారణం అవుతుందనడంలో సందేహంలేదు.

---

# 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు

## స్పెషల్ ఓటర్ నమోదు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సెక్టార్ అధికారి కేంద్రాన్ని సందర్శించింది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఆధార్ ట్యాగింగ్ ప్రక్రియ ఎంతవరకు జరిగింది, నమోదు, మార్పులు చేర్పులు కు సంబంధించి ఎన్ని ఫారాలు వచ్చింది, 18-19 సంవత్సరాల వయస్సు వారు ఎంతమంది ఉన్నది, ఎలక్టోరల్‌లో ఎంతమంది ఉన్నది, వేరే గ్రామాల ఓటర్లు ఎవరైనా నమోదై ఉన్నారా తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. బిఎల్ఓ రిజిస్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన వారందరూ, 1అక్టోబర్, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే పౌరులకు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. జిల్లాలోని జూనియర్, డిగ్రీ కళాశాలలో, వివిధ వృత్తి నైపుణ్య విద్యార్థులందరూ ఓటరుగా నమోదు చేసుకునేలా ప్రధానోపాధ్యాయుల సహకారంతో చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఓటరు జాబితా పకడ్బందీగా ఉండేలా చూడాలని, డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను ఆగస్టు 21న విడుదల చేశామని, ఆగస్టు 26 , ఆగస్టు 27, సెప్టెంబర్ 2, సెప్టెంబర్ 3 తేదీలలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం శిబిరాన్ని ఏర్పాటు చేసి నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మరణించిన వ్యక్తుల వివరాలు ఉంటే వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 19 లోపు తెలియజేయాలని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరూ కోసం దరఖాస్తు చేసుకోవాలని, పోలింగ్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ నమోదు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా బిఎల్ఓ లు ఎం. షాలిని, కె. కవిత తదితరులు ఉన్నారు.



# "పోటీ చేసి తీరుతా.. తగ్గేదేలే" అంటున్న తుమ్మల



## "కాంగ్రెస్ నుండి పోటీచేస్తే బాగుంటుంది అని అభిమానుల అభిమతం"

### సామాజిక వేత్త లోడిగ వెంకన్నయాదవ్

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

శక్తి వంతుడని, పని మంతుడాని, పరిపాలనా దక్షత గల వ్యక్తి గా మచ్చలేని రాజకీయ వేత్తాని, అవినీతికి తావులేకుండా ఖమ్మం జిల్లా రాజకీయాల్లో సంపూర్ణ అవగాహన కలిగిన అనుభవశాలిగా ఆనాడు కేసీఆర్ తమ్మలను తెలుగుదేశం నుండి తన క్యాబినెట్ లోకి నేరుగా తీసుకొని వివిధ శాఖలకు మంత్రి పదవులు ఇచ్చి రాష్ట్ర ప్రజలను ఆశ్చర్య పరిచారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అంతంత మాత్రంగానే ఉన్న అప్పటి టి.ఆర్.యస్ ను తుమ్మల ఖమ్మం ఖిల్లాను గులాభి మయం చేసిన సంగతి విధితమే. తనకిచ్చిన అవకాశాన్ని శక్తి వంచనలేకుండా పార్టీ తో పాటు ఖమ్మం జిల్లా లో అభివృద్ధి ని పరుగులు పెట్టించి అభివృద్ధి ప్రదాతగా నామంసార్థకత చేసుకొన్నారు. నీటి ఎద్దడి తో సాగునీరు త్రాగు నీరు కు అల్లాడుతున్న పాలేరు ను భక్తరామదాసు, మిషన్ భగీరథ నీటితో ఏకకాలంలో రైతాంగానికి ఊపిరి ఊది పంటపొలాలను పచ్ఛధనాన్ని నింపి రైతు మొహం లో చిరునవ్వు ను ఆనందాన్ని నింపారు. తద్వారా వచ్చి న ఎన్నికల్లో రాజకీయ కుట్రలతో ఓటమి పాలైయ్యారు. రాజకీయ కుట్ర అనడానికి స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రియే మాకత్తులుతో మేమేపొడుచుకొన్నాము అని ఆనాడు తుమ్మలను ఉద్దేశించి కేసీఆర్ అన్నారు. జరిగిన కుట్రకు మౌనంగా ఉండి తుమ్మల క్యాడర్ ని నియోజకవర్గ ప్రజలను నమ్ముకొని సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది లక్షల ఎకరాల కు సాగునీరు నీరందించి వర్షాలు వచ్చినా , రాకున్నా , సాగరు జలాలు పాలేరుకు రాకపోయినా, ఆకేరు ఎండిపోయినా పాలేరు ప్రజలకు మూడు పంటలు పండించే విధంగా నాలక్ష్యన్ని పూర్తి చేయడానికి నేను పాలేరు లో తిరిగి పోటీ చేస్తాను అని తరచూ బహిరంగంగానే తుమ్మల చెపుతూవస్తున్నారు.అందుకే పాలేరు ప్రజలు తుమ్మల అభిమానులు పాలేరు లో తుమ్మల పోటీ చేస్తారు అని బలంగా నమ్మకం తో ఉన్నారు.!

ఇటీవల బి.ఆర్.యస్ అధినేత ఏకమొత్తంగా 115 యం యల్ ఏ స్తానాలకు అభ్యర్థులను ప్రకటించిన లిస్టులో పాలేరు లో తుమ్మలకు అవకాశం ఇవ్వలేదు. ఇది చూసిన తుమ్మల అభిమానులు, కార్యకర్తలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. వెంటనే నిరసన జ్వాలలు జిల్లా అంతటా మిన్నంటాయి. మౌనంగాఉన్న తుమ్మల అభిమానుల నిరసనలకు సమీకరణలకు తలవగ్గి హైదరాబాద్ నుండి ఖమ్మం చేరుకోగా జిల్లా నలుమూలల నుండి తరిలివచ్చిన తన అభిమానులను చూసి భావోద్వేగాలతో ప్రసంగించారు. అభిమానుల అభిరుచి మెరకు నేను ఎన్నికల్లో పోటీ చేస్తాను అని అన్నాక అభిమానులలలో ఆనందం నిండుకొన్నది.

కాని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్తానాలు ప్రకటించి ఉన్నందున తుమ్మల అభిమానులకు బిఆర్ యస్ పై ఎటువంటి నమ్మకం లేక పోగా మా నాయకుడు తుమ్మలకు అన్యాయం చేశాడు కేసీఆర్ అనే భావన ప్రతీ కార్యకర్తలో గూడు కట్టుకొని ఉంది.స్వతంత్ర గా గాని లేదా ఏపార్టీనుండి పోటీ చేసినా పర్వాలేదు గాని పాలేరు లో మాత్రం పోటీ చేసితీరాలి అనే ఖసిని కార్యకర్తలు బహిరంగంగ ప్రచారం తో వీదికెక్కారు.అది తుమ్మల రాకతో బలప్రదర్శన చేసి చూపించారు. నిన్న ఒకరికొకరు తోడై మన నాయకుడు పోటీ చేయడం కాదు గెలిచి తీరాలి అనే భావన బలంగా వినిపించారు. దీనిలో భాగంగా ఒకఅడుగు ముందు కేసి కాంగ్రెసు నుండి పోటీచేస్తేనే బాగుంటుంది అని గుసగుసలు మొదలు పెట్టారు. తుమ్మల ప్రమేయం లేకుండానే తుమ్మల మనసులో మాట తెలుసుకోకుండా నే ఆనోటా ఈనోట తుమ్మల కాంగ్రెసు నుండి పోటీ చేయాలి అనే మాట జిల్లా మొత్తం విశ్వవ్యాప్తంగావినిపించేలా మాట్లాడుకొంటున్నారు. ప్రజలనుండి తుమ్మల అభిమానులనుండి ఏకకంఠంగా కాంగ్రెసు నుండి పోటీ చేయాలన్న వాదన ప్రతిమనిషికి బలంగా వినిపించేలా వాదనలు వినిపించారు. ఇదిఎంతగా ప్రచారంలో కి వెళ్ళింది అంటే తుమ్మల నిర్ణయం తో ప్రమేయం లేకుండానే పాలేరు లో తుమ్మల కాంగ్రెసు నుండి పోటీ చేస్తారు అన్నంతగా ప్రజలు నిర్ణయం తీసుకున్నారు. దీనికి తోడు కొత్తగూడెంలో జలగం తనయుడు వెంకట్రావు ఖమ్మంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పాలేరు లో తుమ్మల నాగేశ్వరరావు గారు కాంగ్రెసు నుండి పోటీ చేస్తే జిల్లా రాజకీయ స్వరూపమే మారిపోతుంది అని జిల్లా ప్రజనుండి తుమ్మల అభిమానుల నుండి ఈ వాదన బలంగా వినపడింది. దీనికి కారణం కూడ లేకపోలెదు.తుమ్మల కేసీఆర్ ను ఎంతగానో నమ్మి పార్టీ కి క్రమశిక్షణ కు బద్దుడై ముఖ్యమంత్రి ని నేను నమ్మాను ,నాకు కేసీఆర్ ద్రోహం చేయడు అని తుమ్మల తరుచూ చెపుతూవచ్చారు.ఇది ప్రజలు కూడా నమ్మారు.తుమ్మలకు ఈవిధంగా జరగడం వలన తుమ్మలకు అన్యాయం జరిగింది అనే భావన జిల్లా ప్రజలలో తుమ్మల అభిమానులలో నే కాదు ప్రతీ ఒక్కరిలో కోపం కట్టలు తెంచుకుని వచ్చింది.ఈ మోసానికి కాంగ్రెసు వక్కటే ప్రత్యమ్నాయం గా భావించి ఏకనిర్ణయంగా ప్రజలు వచ్చేశారు. ఇదిఎంతటి బలీయమైన నిర్ణయం గా తయ్యార్ అయిందంటే ఒక వేళ్ళ కేసీఆర్ పిలిచి టిక్కెట్ ఇచ్చిన ప్రజలు శాంతించరు అన్నవిధంగా ఉంది. అదే తరహాలో సారు కాంగ్రెస్ లోకి వెళ్ళాలన్నదికూడ అంతే బలమైన నిర్ణయం గా ప్రజలు ఉన్నారు. ప్రజల నిర్ణయాని అనుగుణంగా తుమ్మల నిర్ణయం తీసుకొంటారని ఆశిద్దాం....

# ఖమ్మం..బీజేపీదే

**జిల్లా నుంచి అసెంబ్లీ కాషాయటీమ్**

**నీకు దమ్ముంటే రా కేసీఆర్...**

**సింగరేణి ఎవరి హయంలో నాశనమైందో తెల్చుకుందాం..**

**పార్లమెంట్‌లో కాంగ్రెస్ కు వంత పాడే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ..**

**తెలంగాణలో బి.ఆర్.ఎస్. ని బొంద పెట్టడమే బీజేపీ లక్ష్యం..**

**ఖమ్మంలో అమిత్ షా బహిరంగ సభ సూపర్ సక్సెస్ అవుతుంది**

**లక్ష మంది జనం తరలివస్తారు**

**విలేకర్ల సమావేశంలో స్పష్టం చేసిన మాజీ మంత్రి ఈటేల రాజేందర్**

(కొత్తగూడెం-విజయం న్యూస్)

రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీజేపీ పార్టీ అభ్యర్థులు కచ్చితంగా అసెంబ్లీలోకి అడుగు పెట్టడం ఖాయమని మాజీ మంత్రి, బీజేపీ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై మండిపడ్డారు. సీఎంకేసీఆర్ కు సవాల్ విసిరారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందుదొందేనని, ప్రజలను నిలువున మోసం చేస్తూ పాలించే పార్టీలేనని అన్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే వారి బండారం ఎక్కడ బయటపడతాయోననే భయంతో బీజేపీ పార్టీని ఒంటరి చేసే ప్రయత్నం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. రెండు పార్టీలు తూర్పు ముక్కలేనని ఆరోపించారు. పార్లమెంట్ లో రెండు పార్టీలు ఒకే నిర్ణయంతో ఉంటాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కి బి.ఆర్ఎస్ పార్టీ కి లోపాయకారి ఒప్పందం ఉందని, పార్లమెంట్ లో కాంగ్రెస్ కు వంత పాడే పార్టీ బి.ఆర్.ఎస్ పార్టీ అని అన్నారు. తెలంగాణలో బి.ఆర్.ఎస్.పార్టీ ని బొంద పెట్టడమే బీజేపీ పార్టీ లక్ష్యమన్నారు. 100 సంవత్సరాల చరిత్ర కలిగిన సింగరేణిలో ఒకప్పుడు 1,26,000 మందితో ఉన్న కార్మికులు తెలంగాణ రాకముందు 63000 మంది మిగిలిందని ఆరోపించారు. తెలంగాణ వచ్చిన తరువాత 43000 మంది మాత్రమే కార్మికులు ఇప్పుడు మిగిలారని గుర్తు చేశారు.

సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేస్తున్నదని కేసీఆర్ ఆరోపిస్తున్నారని, కానీ అదంతా అబద్ధపు ప్రచారమని కొట్టిపాడేశారు. నీకు దమ్ముంటే రా కేసీఆర్...సింగరేణిని ఎవరు నాశనం చేస్తున్నారో తేల్చుకుందామని సవాల్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం లోకి వచ్చిన తరువాత సింగరేణికి పూర్వ వైభవం వచ్చేలా చేస్తామని హామినిచ్చారు. ఈ జిల్లాల నుండి బీజేపీ లో చేరే వారు అనేకమంది ఉన్నారు, త్వరలోనే వారందరు చేరతారన్నారు. ముఖ్యమైన పదవులన్నీ కేసీఆర్ ఆయన దెగ్గరే ఉంచుకొని మిగతావి వేరే వారికి ఇచ్చారని దుయ్యబట్టారు. 11 శాతం ఉన్న మాదిగలకు కేసీఆర్ పట్టించుకోవట్లేదని, ఉన్నవారిని కూడా బయటకు వెళ్లగొడుతున్నారని ఆరోపించారు. బి.ఆర్.ఎస్.లో కేసీఆర్ కుటుంబ సభ్యులే ముఖ్య పదవులలో ఉంటారు కావున అది కుటుంబ పార్టీ అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ అయినా ప్రధాన మంత్రి గా ఉన్న మన్మోహన్ సింగ్ సోనియా చేతిలో కీలు బొమ్మల పనిచేశారని తెలిపారు. బీజేపీ పార్టీ మాత్రమే అందరికి



న్యాయం చేస్తుంది, టీ అమ్ముకునే వ్యక్తి దేశానికి ప్రధాన మంత్రి అయ్యాడంటే దానికి కారణం బీజేపీ పార్టీనేనని ఆయన స్పష్టంచేశారు. ప్రాంతీయ పార్టీ లతో వారి కుటుంబాలు ఎదుగుతాయి తప్ప మిగతవారు పై స్థాయికి రాలేరన్నారు. 4 కోట్ల మంది ఉన్న తెలంగాణాలో అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ పార్టీ అన్ని వర్గాలకు సముచిత స్థానం ఇవ్వనున్నదని తెల్చిచెప్పారు. అమిత్ షా బహిరంగ సభకు భారీ జన సమీకరణ ఖమ్మం ఎస్ఆర్అండ్ బీఎన్ఆర్ కళాశాల ప్రాంగణంలో రైతు గోస-బీజేపీ భరోసా నే బహిరంగ సభ జరుగుతుందని ఈటెల రాజేందర్ తెలిపారు. ఈ సభ ఆదివారం మద్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న సభకు అమిత్ షా హాజరవుతున్నారని తెలిపారు. ఇప్పటికి రెండు సార్లు ఖమ్మం పర్యటన వాయిదా పడిందని, ఈ సారి కచ్చితంగా సభ ఉంటుందన్నారు. అన్ని నియోజక వర్గాలనుండి వందలాలది మంది పెద్ద ఎత్తున ఈ సభకు తరలిరానున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఇంత స్పందన ఉంటుందని ఊహించలేదన్నారు. బీజేపీ కి ఖమ్మం జిల్లాలో మీటింగ్ పెట్టుకునే స్థాయి ఉందా అనే వారికి రేపు సమాధానం దొరకనుందని సప్పం చేశారు. 30 ఏళ్లుగా కమ్యూనిస్టుల కోట త్రిపురాని బద్దలు కొట్టి బీజేపీ గెలిచిందని, ఆ విధంగానే తెలంగాణలో బీజేపీ గెలవబోతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం జాతీయజెండాను గొల్కోండపై ఎగరైస్తామని తెలిపారు.

# అందరికి అప్పుడే... అదరించేనా..?



(పార్టీలకు అతీతంగా అందరి ఇండ్లకు వెళ్తున్న కందాళ, రాష్ట్రంలోనే ఎవరు చేయని విధంగా చనిపోయిన వారి కుటుంబానికి రూ.10వేల చొప్పున అర్ధిక సహాయం చేస్తున్నారు.. ఐదేళ్లలో వేలాధి మంది కుటుంబాలకు రూ.10వేల చొప్పున చేయూతనందించి ప్రతి ఇంటకి పెద్దకొడుకైయ్యాడు. అలాంటి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌కి రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ ఏ ఎమ్మెల్యేకి లేని మాస్ ఫాలోయింగ్ ఉంది. కానీ అది మాస్ బలం కాదు.. కాసుల బలమే అంటూ కొందరు చెప్పడం గమనర్హం. అయితే అనుకోకుండా పార్టీ మారిన ఆయన అధికార పార్టీలో కీలకనాయకుడిగా మారారు.. అభివద్ది ప్రధాతగా పేరుగాంచిన మాజీ మంత్రిని సైతం కాదని అధినేత మనుసును గెలుచుకున్న కందాళ ఉపేందర్ రెడ్డి పాలేరు నియోజకవర్గ టిక్కెట్ ను దక్కించుకున్నారు.. మరోసారి ఎమ్మెల్యేగా గెలిచేందుకు ప్రచారం షూరు చేశారు.. అయితే పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్ రెడ్డిపై ప్రజలు కొంత కోపంగా ఉన్నారు.. కష్టకాలంలో మంత్రిని కాదని ఓట్లేసి గెలిపిస్తే ఏ ఒక్కరికి చెప్పకుండా అధికార పార్టీలో చేరారనే కోపం ప్రజల్లో

## బయోడేటా..

**పాలేరు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి: కందాళ ఉపేందర్‌రెడ్డి**

**పుట్టిన తేదీ: 9 జనవరి 1960**

**జన్మస్థలం: రాజుపేట, కూసుమంచి మండలం, ఖమ్మం జిల్లా**

**తల్లిదండ్రులు: కందాళ నర్సింహారెడ్డి, మోహినీదేవి**

**భార్య: కందాళ విజయమ్మ**

**కుమార్తెలు: దీపిక, దీప్తి**

**చదువు: బీఎస్సీ**

ఇప్పటికి పోలేదు.. అంతే కాకుండా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఓడిపోవడానికి కారణమైన కొందరు వ్యక్తులను వెంటవేసుకుని తిరుగుతుండటం పట్ల కూడా పాలేరు ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు.. తుమ్మల నాగేశ్వరరావుతో ఉన్నప్పుడు గాలిలో తెలియాడిన ఆ నేతలు, తిరిగి ఎమ్మెల్యే దగ్గర చేరి సామాన్యులను సార్ వద్దకు వెళ్లకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. రహస్యంగా మాట్లాడుకునే అవకాశం ఇవ్వడం లేదని చెబుతున్నారు.. ముఖ్యంగా తన కోసం కష్టపడి పనిచేసి ఓట్లు వేసి గెలిపించిన నాయకులపై కేసులు బనాయించడంపై కొంత మేరకు ఆగ్రహం తో ఉన్నట్లుగా కనిపిస్తోంది.. అయితే ఇదంతా పాలపై పొంగులాంటిదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు భావిస్తున్నట్లు తెలుస్తోంది.. అయినప్పటికి పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ టిక్కెట్ ను పొందిన కందాళ ఉపేందర్ రెడ్డి అందరికి అప్పుడే కానీ.. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో సక్సెస్ అవుతారా..? లేదా..? వేచి చూడాల్సిందే..?

### కుటుంబ నేపథ్యం:

తండ్రి నర్సింహారెడ్డి, మోహినీదేవి కాంగ్రెస్ పార్టీ నాయకులు. తండ్రి రాజుపేటలో కాంగ్రెస్ సర్పంచ్‌గా సేవలందించారు. కాంగ్రెస్‌పార్టీలో జిల్లాస్థాయి పదవులు పొందారు.

పనులు : రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్ గా ప్రారంభమైన తన భవిష్యత్..నేడు దేశంలోనే బిగెస్ట్ కాంట్రాక్టర్ గా ఎదిగారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డికి, ఆయన కుటుంబానికి అప్తమిత్రుడు..

### రాజకీయ నేపథ్యం:

2009, 2014 లో కాంగ్రెస్ తరుపున పాలేరు టిక్కెట్ ఆశించిన కందాళ ఉపేందర్ రెడ్డి నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా వైద్యశిబిరాలను ఏర్పాటు చేస్తూ, పాఠశాలలకు ప్లేట్లు, బల్లాలు పంపిణీ చేస్తూ, దేవాలయాలకు అర్థిక చేయూతనందిస్తూ వచ్చారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పాలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి మంత్రిగా పనిచేస్తున్న తుమ్మల నాగేశ్వరరావుపై 4వేలకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిచారు. తర్వాత కొంతకాలానికి బీఆర్ఎస్‌లో చేరారు. రెండవ సారి ఎమ్మెల్యేగా బరిలోకి దిగేందుకు సిద్దమైయ్యారు. తనకు సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామికావడమంటే ఇష్టం. నిరుపేద విద్యార్థుల అభ్యున్నతికి తోడ్పాటునందించడం, వారిని వృద్ధిలోకి తీసుకురావడం ప్రధాన ధ్యేయం. పిలుస్తే పలికే మనసు ఆయన స్వంతం.

### బలం

పాలేరు ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ప్రజలకు అందుబాటులో ఉండటం, పిలిస్తే పలకడం, సహాయం అని వస్తే వెనుచూడకుండా సహాయం చేయడం ఆయన బలం. కులమతాలకు తావులేకుండా అందర్ని అప్యాయతగా పలకరించడం ఆయన బలం. బీఆర్ఎస్ పార్టీ లో చేరడం, అధికార పార్టీ నుంచి టిక్కెట్ రావడం బలం. తను తిరగడమే కాకుండా కుటుంబాన్ని కూడా ఇంటింటికి తిప్పడం, ప్రజల యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం ఆయన బలం. మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, సండ్ర వెంకటవీరయ్య లాంటి వారి రాజకీయ చేయూతనందించడం ఆయన బలం. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బలంగా ఉండటం, పాలేరు నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ వైపు ఉండటం బలం.

### బలహీనత..

17 రోజులకే పాలేరు ఎమ్మెల్యేను చేసిన కార్యకర్తలను, పార్టీ నాయకులను వదిలేసి, వాళ్లకు చెప్పకుండా పార్టీ మారడం బలహీనత. పార్టీ కార్యకర్తలు, నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపించే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం రావడం బలహీనత. ప్రశ్నించే వారిపై, సోషల్ మీడియాలో ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, పోలీసుల ద్వారా ఇబ్బందులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారనే ప్రచారం బలహీనత. సోషల్ మీడియాలో కొందరు కార్యకర్తలు పదేపదే యువకులపై కౌంటర్లు వేస్తూ బెదిరింపులకు దిగుతున్నారనే ప్రచారం బలహీనత.. కొందరిని నమ్మడం..వాళ్లకే బాధ్యతలివ్వడం, వారిని నివారించే చర్యలు లేకపోవడం పట్ల ప్రజల్లో ఆగ్రహం ఉన్నట్లుగా ప్రచారం జరగడం, వారంత ఆసంతృ గా ఉండటమే బలహీనత.. పదవుల విషయంలో ఆలోచించకుండా ఇంటికి రెండు పదవులు ఇవ్వడం బలహీనత.. గ్రామాల్లో పట్టు లేకపోవడం.. ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం బలహీనత.. బీఆర్ఎస్ పార్టీ రెండు ముక్కలు కావడం బలహీనత.. రెండు ముక్కలు అయ్యే విధంగా చేసుకోవడం బలహీనత. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులను నమ్మి నాకు ఓట్లేస్తారని నమ్మడం బలహీనత.

# నామను కలసిన లింగాల కమలరాజ్



## నామకు కమలరాజ్ ధన్యవాదాలు

## కమలరాజ్ ను అభినందించిన నామ

## 10 స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం : నామ

**ఖమ్మం, ఆగస్ట్ 26(విజయం న్యూస్):**

ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లా మధిర నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన పేరు ఖరారు చేసిన సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ హైదరాబాద్‌లో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావును క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామ లింగాల కమలరాజ్ ను సంతోషంతో దగ్గరకు తీసుకొని అభినందించారు. రానున్న ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 కి 10 స్థానాలు గెలిచి, సీఎం కేసీఆర్‌కు బహుమతిగా ఇద్దామని నామ అన్నారు.కేసీఆర్ మూడోసారి సీఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. తొమ్మిదేళ్లలో జరిగిన అద్భుత ప్రగతే బీఆర్ఎస్ విజయానికి సోపానాలు అవుతాయని పేర్కొన్నారు. మళ్లీ మూడోసారి కేసీఆర్ సీఎం పదవి చేపట్టి, తెలంగాణాను మరింత అభివృద్ధి చేస్తారని, ఇప్పటికే తెలంగాణా అభివృద్ధిలో అన్నింటా నెంబర్ వన్‌గా ఉందన్నారు. కేసీఆర్ సారథ్యంలో వ్యవసాయం పండుగను సంతరించు కుందన్నారు. రైతు రాజు అయ్యాడన్నారు. రైతు బంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్, కళ కళ కళాడుతున్న నీటి ప్రాజెక్టులతో తెలంగాణా దేశానికే డిక్సూచిగా మారిందన్నారు. మట్టిని నమ్ముకున్న రైతన్నకు ఏడాదికి రెండు సార్లు రైతు బంధు అందించడం దేశంలో ఎక్కడా లేదని నామ నాగేశ్వరరావు అన్నారు.

# బీజేపీ సభ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్, సీపీ

ఖమ్మం, ఆగస్టు 26(విజయం న్యూస్):




కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, సీఆర్పీఎఫ్ కమాండెంట్ ధరమ్ వీర్ జాఖర్ లతో కలిసి సర్దార్ పటేల్ స్టేడియంలో కేంద్ర హోంమంత్రి పర్యటన ఏర్పాట్లను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. సంబంధిత అధికారులు పర్యటన పూర్తయ్యేవరకు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యులు, అన్ని సదుపాయాల అంబులెన్స్, ఫైర్ ఇంజన్, కావాల్సిన వాహనాలు స్పేర్‌తో సహా సిద్ధం చేయాలన్నారు. పటిష్ట కార్యాచరణ చేసి, అమలు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తుగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సహా సన్నద్ధం అవ్వాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ఏ.సీ. బోస్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి డా. బి. మాలతి, జిల్లా రవాణాధికారి కిషన్ రావు, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, సీఆర్పీఎఫ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హరితహారంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే సండ్ర

## మొక్కలు బ్రతికించే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలి



**తల్లాడ ఆగస్టు 26 విజయం (న్యూస్)**

తల్లాడ పట్టణంలో కొత్తగూడెం రోడ్‌లో ఉన్న మైత్రి వెంచర్లో మల్లారం గ్రామ పంచాయతీకి సంబంధించిన వెంచర్లో హరితహారం, మొక్కలు నాటే కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినా తర్వాత సుమారుగా 250 కోట్ల మొక్కలు నాటాలి అని ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక గొప్ప సంకల్పంతో ముందుకు వెళ్లడం జరిగింది.తెలంగాణనే దేశంలో మొక్కలు ఎక్కువగా పెంచిన రాష్ట్రంగా అనేక సంస్థలు గుర్తించి 7% అదనంగా మొక్కలు పెంచిన రాష్ట్రంగా వారు గుర్తించి అవార్డ్స్ ఇవ్వటం జరిగింది.ఇవ్వాళ సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, నాటిన ప్రతి మొక్కకు సంరక్షణ కోసం (బతికించే విధంగా)వాటిని పెంచే విధంగా బాధ్యత తీసుకోవాలని,ముఖ్యమంత్రి సంకల్పం వానలు బాగా కురవలని, అంతరించిపోతున్న అడవులు వల్ల వర్షాలు పడటం లేట్ కావటం వల్ల ఇబ్బందులు ఉండకూడదు కాబట్టి భావితరాల భవిష్యత్తు కోసం ఈ ఒక్క రోజే కోటి మొక్కలు నాటే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, రైతు బంధు మండల అధ్యక్షులు దుగ్గిదేవర వెంకటలాల్, వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ దూపాటి. భద్రరాజు, ఎంపీడీవో కొండపల్లి శ్రీదేవి, తల్లాడ ఈవో సువర్ణ ఉమ, ఏపీ ఓ కోటయ్య, ఎస్సై పి.సురేష్,సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, దగ్గుల శ్రీనివాస రెడ్డి, పట్టణ అధ్యక్షులు జి. వి. ఆర్,మండల బి.ఆర్.యస్ ఉపాధ్యక్షుడు చాల్లా నాగులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారమే పరమావధిగా కృషి చేయాలి

### మైనార్టీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు హుసేన్

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**



అధికారమే లక్ష్యంగా ప్రతి మైనార్టీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ ముస్లిం మైనార్టీ సెల్ అధ్యకలు సయ్యద్ మూజాహిధ్ హుస్సేన్ కోరారు. శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ముస్లిం మైనార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ కార్యాచరణ,బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలపై ఛార్జ్ షీట్, పోస్ట్ కార్డ్ ఉద్యమం ద్వారా ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా మైనారిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు మహ్మద్ అస్గర్, మండల అధ్యక్షులు బాషా, మస్తాన్, గూడ్ సాహెబ్, ఇబ్రాహీం, ఇస్మాయిల్, జాని పాష, ఫయాజ్, ముజాహిద్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా బహిరంగ సభను జయప్రదం చేయండి

### అస్సాం ఎమ్మెల్యే రామకృష్ణ గోష్

**తల్లాడ ఆగస్టు 26 (విజయం న్యూస్)**



కేంద్ర హెూం శాఖ మాత్యులు అమిత్ షా ఖమ్మం బహిరంగ సభను విజయవంతం చేసేందుకు ఆ కార్యక్రమంలో భాగంగా తల్లాడలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రామకృష్ణ గోష్ అస్సాం ఎమ్మెల్యే పాల్గొని మార్గదర్శం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన అవినీతి లేకుండా ఎలాంటి ఆర్థిక సంక్షోభం లేకుండా సజావుగా నడిపిస్తున్నటువంటి ఘనత ప్రధాని మోడీదే అని డబుల్ ఇంజన్ సర్కార్ కారణంగా అస్సా వంటి రాష్ట్రాల్లో కేంద్ర రాష్ట్ర సహకారంతో పేదలకు అద్భుతమైన పథకాలు అందుతున్నాయని కానీ తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మే స్థితిలోకి దిగజారిందని ఇది కేసీఆర్ కుటుంబ పరిపాలన కారణమని అన్నారు. కాంగ్రెస్ హయాంలో లేని అభివృద్ధి ఈశాన్య రాష్ట్రాల్లో చైనా పాకిస్తాన్ తీర ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి ఎంతో ఘనీయంగా జరిగిందని కొనియాడారు.

## మానవీయతకు మారుపేరు మదర్ తెరిస్సా

### ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు వ్యాఖ్య

**తల్లాడ ఆగస్టు 26 (విజయం న్యూస్)**



మానవీయతుకు మార్గదర్శకురాలు ప్రార్థించే పెదవులు కన్నా - సాయం చేసే చేతులు మిన్న అనే ఒక నినాదంతో యావత్ భారతదేశంలోనే గొప్ప సంఘ సేవకురాలుగా పేరొందిన భారతరత్న అవార్డు గ్రహీత మదర్ తెరిసా 113 వ జయంతి వేడుకలు మండల కేంద్రంలో మదర్ తెరిస్సా హెల్పింగ్ హ్యాండ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పాల్గొని మదర్ తెరిసా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు,పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వీర మోహనరెడ్డి,వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు జివిఆర్, చాల్లా నాగులు,సీనియర్ పాత్రికేయులు దుగ్గిదేవర అజయ్ కుమార్,మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము,మదర్ తెరిసా హెల్పింగ్ హ్యాండ్ అధ్యక్షులు కొత్తూరు ఫణీంద్ర వార్డ్ మెంబర్ తేలూరి రఘు,వివిధ సేవా సంఘాల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## పలువురిని పార్టీలోకి ఆహ్వానించిన బీపీ నాయక్

**తల్లాడ ఆగస్టు 26 (విజయం న్యూస్)**

సింగరేణి మండలాల్లో 27వ తారీఖున ఖమ్మంలో జరిగే కేంద్ర హెూంశాఖ మాత్యులు అమిత్ షా భారీ బహిరంగ సభ కార్యక్రమంలో జన సమీకరణ గురించి పార్టీ బలోపేతం గురించి సదస్సులను బిపి నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా కారేపల్లి మండలంలో పలువురినీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైరా టౌన్ భారతీయ జనతా పార్టీ నాయకురాలు సంధ్య భర్త ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



## పలువురికి కొండూరు సుధాకర్ పరామర్శ

**తల్లాడ ఆగస్టు 26 (విజయం న్యూస్)**

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వర్గ అనుచరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. నిమ్మకాయల సూరమ్మ మరణించగా వారి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఇటీవలే అనారోగ్యానికి గురైన కర్లకంటి నాగరత్నంను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేశుల రవి, పగడాల లచ్చిరెడ్డి, కిన్నెర శ్రీనివాసరావు, ఆదూరి అశోక్, నిమ్మకాయల శివ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షా సభకు భారీగా తరలిరండి

**ఏన్కూరు. ఆగస్టు 26 (విజయం న్యూస్)**



ఖమ్మంలో నేడు (ఆదివారం) జరగనున్న కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని బిజెపి రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్, వైరా నియోజకవర్గ బిజెపి నాయకులు బీపీ నాయక్ కోరారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల్లో విస్తృతంగా పర్యటించి, జన సమీకరణకు ఏర్పాటు చేశామని బిపి నాయక్ తెలిపారు. నియోజకవర్గం నుంచి 5వేల మంది అమిత్ షా సభకు తరలివస్తారని, అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. దేశాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమనిఅన్నారు. గ్రామాల సమాగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని బిపి నాయక్ తెలిపారు.

vijayam_daily vijayam_telugu vijayam_news విజయం




# వస్తున్నా.. నేను 'సై'

- ఖమ్మానికి అమిత్ షా..
- భారీ ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు
- ఖమ్మం ఎస్ఆర్అండ్ బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో భారీ బహిరంగ సభ
- లక్షకు పైగా జన సమీకరణ
- నియోజకవర్గానికి ఇంచార్జీలుగా ఎమ్మెల్యే, జాతీయ నేతలు
- చాలెంజ్‌గా తీసుకున్న కాషాయదళం
- అబ్బురపరిచే వేదిక.. సభా స్థలం
- కషాయమయంగా మారిన ఖమ్మం నియోజకవర్గం



(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

రోజుల తరువాత ఖమ్మంలో బీజేపీ బహిరంగ సభను నిర్వహించబోతుంది..ఆ పార్టీ జాతీయ కీలక నేత, కేంద్ర హోమంత్రి అమిత్ షా ఈ బహింరగ సభకు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఆదివారం సాయంత్రం జరిగే ఈ సభకు పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకత్వం సర్వం సిద్దమైందది. అందుకు గాను భారీ ఏర్పాట్లు చేసే పనిలో నిమగ్నమైయ్యారు. బహిరంగ సభకు భారీగా జన సమీకరణ చేయలనే ఉద్దేశ్యంతో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకత్వాన్ని నియోజకవర్గానికి ఒక ఎమ్మెల్యే, కీలక నాయకుడ్ని ఇంచార్జ లుగా నియమించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి లక్షకు పైగా జన సమీకరణ చేయాలని, బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు కాషాయ దళం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. అలాగే పోలీసులు భారీ పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నారు. కేంద్ర హో మంత్రి అమిత్ షా జిల్లా పర్యటనకు వస్తున్న నేపథ్యంలో ఖమ్మం పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహిస్తున్నారు. ఎక్కడ చిన్న అవాంచనీయ సంఘటన చోటు చేసుకోకుండా అణువనువునా తనిఖీలు చేసే అవకాశం ఉంది. వీఐపీ గ్యాలరీకి వెళ్లాలంటే పాస్ లేకుండా అనుమతినిచ్చే పరిస్థితి కనిపించడం లేదు. అలా భారీ పటిష్ట బందోబస్తును నిర్వహిస్తున్నారు.

## మధ్యాహ్నాం 3.30గంటలకు ఖమ్మంకు అమిత్ షా

తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి జిల్లాలో బహిరంగ సభలను నిర్వహిస్తోంది. ఈ సభలకు జాతీయ కీలక నాయకత్వం హాజరయ్యే విధంగా చర్యలు తీసుకుంటుంది. ముఖ్యంగా బీజేపీకి అణువైన జిల్లాల్లో కేంద్ర హోమంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు నడ్డా బహిరంగ సభలకు హాజరువుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగానే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీజేపీ పార్టీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు.ఈ సభకు కేంద్ర హోమంత్రి అమిత్ షాను ఆహ్వానించగా, గత రెండు నెలల క్రితమే ఈ సభ జరగాల్సి ఉంది. కానీ రెండు సార్లు పలు కారణాల రిత్యా సభ వాయిదా పడింది. దీంతో తిరిగి ఆగస్టు 27న ఖరారు చేయగా, భద్రాచలంలో భద్రాద్రి రామయ్యను దర్శించుకుని ఖమ్మం వచ్చే విధంగా పర్యటన షెడ్యూల్ ను ఖరారు చేశారు. కానీ అనివార్యకారణాల వల్ల సమయభావం వల్ల భద్రాచలంలోని రామయ్య దర్శనాన్ని రద్దు చేసి బహిరంగ సభకు అమిత్ షా హాజరవుతారని షెడ్యూల్ ను మరోసారి విడుదల చేశారు.

## రైతు గోస- బీజేపీ భరోసా పేరుతో సభ

తెలంగాణ రాష్ట్రంలో రైతులు అరిగోస పడుతున్నారని, ప్రభుత్వం రైతుల పట్ల వివక్ష చూపిస్తుందని ఆరోపిస్తూ బీజేపీ పార్టీ అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టింది. అందులో భాగంగానే అమిత్ షా వచ్చే బహిరంగ సభకు 'రైతు గోస- బీజేపీ భరోసా' పేరు పెట్టి సభను నిర్వహిస్తున్నారు. ఈ బహిరంగ సభలో అమిత్ షా రైతులకు కొన్ని హామిలు ఇచ్చే అవకాశం ఉందని బీజేపీ నాయకులు చెబుతున్నారు. ఒక రకంగా బీజేపీ రైతు డిక్లరేషన్ అని చెప్పవచ్చు. రైతులకు కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తోంది, రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని వివరించే అవకాశాలు ఉన్నాయి.

### అబ్బుర పరిచే విధంగా సభ

రైతు గోస- బీజేపీ భరోసా పేరుతో నిర్వహించే బహిరంగ సభ ప్రాంగాణాన్ని ప్రజలందరు అబ్బురపరిచే విధంగా తయారు చేస్తున్నారు. సుమారు 100 అడుగుల వెడల్పు, 40 అడుగుల పొడవుతో సభా వేదికను తయారు చేయగా, సుమారు 100 మీటర్ల పొడవు, 200 మీటర్ల వెడల్పతో భారీ సభా ప్రాంగణాన్ని తయారు చేశారు. మొత్తం డేరా ట్రైఫ్ లో ప్లాస్టిక్ వేదికను తయారు చేస్తున్నారు. వర్షం వచ్చిన కురవకుండా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. సుమారు 30వేల నుంచి 50వేల వరకు ప్రజలు కుర్చునే విధంగా అందరికి కుర్చీలను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మీటింగ్ కు వచ్చిన ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేకంగా ప్యాన్లను, ఎల్ ఈడీ బల్బులు, భారీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ఖమ్మం నగరాన్ని సుందర్భంగా కాషాయ జెండాలతో నింపిపడేశారు. ఎక్కడ చూసిన ఖమ్మంలోని ప్రధాన వీధులు కషాయ జెండాలతో నిండిపోయాయి. అడుగడుగ ఫ్లెక్సీలు, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. మొత్తానికి బహిరంగ సభను సక్సెస్ చేసేందుకు బీజేపీ నాయకత్వం తీవ్రంగా కష్టపడుతోంది.

## నూతన శకానికి స్వాగతం పలకండి.

రాజీపడే నిరాశజీవులే అడుగడుగునా కనిపిస్తుంటే, అహంకారం, స్వార్థం
జాతి మనుగడనే మంటగలుపుతుంటే... ఏమైపోతుంది స్వాతంత్ర్యం..!
ఎటువైపు వెళుతుంది మన భారతదేశం..!
మోడువారిన హృదయాలు అతి భయంకర పాశానుల మధ్య అపహాస్యం
పాలవుతుంటే...
ఏమైపోతుంది స్వాతంత్ర్యం..!
ఎటువైపు వెళుతుంది మన భారతదేశం..!
మానవతా దీపం కొండెక్కిపోతుంటే...
ఏమైపోతుంది స్వాతంత్ర్యం..!
ఎటువైపు వెళుతుంది మన భారతదేశం..!
మదమెక్కిన అంబోతులు రాక్షసత్వంతో రంకెలువేసి
అవాంఛనీయ చేష్టలు చేస్తుంటే...
ఏమైపోతుంది స్వాతంత్ర్యం..!
ఎటువైపు వెళుతుంది మన భారతదేశం..!
ఎడారి ఆకలి మంటలు డొక్కలొ వేగంగా పాకుతుంటే బడికి వెళ్లే వయస్సులో
తట్ట పార నెత్తిన పెట్టుకొని బతుకు వెళ్లదీస్తుంటే...
ఏమైపోతుంది స్వాతంత్ర్యం..!
ఎటువైపు వెళుతుంది మన భారతదేశం..!
యువతీ యువకుల్లారా...
నవభారత పౌరుల్లారా...
భరతమాత కన్న కలలు నిజం చేస్తూ...
నూతన శకానికి స్వాగతం పలకండి...!
వందేమాతరం.



శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి)
చరవాణి 9347042218